Vol/సంపుటి: 1 | No./సంచిక: 329 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in బుధవారం, 28 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ఈటల హత్యకు కౌశిక్‌రెడ్డి కుట్ర

- హత్యకు 20 కోట్లు ఖర్చు చేస్తానన్న ఎమ్మెల్సీ
- కౌశిక్ రెడ్డి లాంటి పిచ్చికుక్కను ప్రోత్సహిస్తున్న కేసీఆర్
- ఈటెల సతీమణి జమున సంచలన ఆరోపణలు

హైదరాబాద్ జూన్27 (యదార్థవాది) బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హత్యకు పాడి కౌశిక్ రెడ్డి కుట్ర పన్నారని ఆయన సతీమణి జమున సంచలన వ్యాఖ్యలు చేశారు. తన భర్తను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈటల జమున మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, ఈటల రాజేందర్ హత్యకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఈటల హత్యకు రూ. 20 కోట్లు ఖర్చు చేస్తానని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తన అనుచరులతో అన్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రోత్సాహంతోనే కౌశిక్ రెడ్డి చలరేగిపోతున్నారని జమున వ్యాఖ్యానించారు. మా కుటుంబ సభ్యులది ఒక్క రక్తపు బొట్టు కారినా సీఎం కేసీఆర్‌దే బాధ్యతని అన్నారు. కౌశిక్ రెడ్డి ఓ పిచ్చికుక్క. తెలంగాణ ఉద్యమకారులంటే.. మొదట వినిపించే పేరు ఈటల రాజేందర్. పిచ్చి కుక్కను సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ చేసి హుజూరాబాద్ ప్రజల మీదకు వదిలారు. హుజురాబాద్‌లో పిచ్చి కుక్క అరాచకాలు పెరిగిపోయాయి. హుజూరాబాద్ ప్రజలు, మహిళల పట్ల ఇష్టానుసారంగా పిచ్చి కుక్కలా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ పిచ్చి చేష్టలకు సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలి. అమరవీరుల స్థూపాన్ని ఉద్యమంలో లేని పిచ్చికుక్క కూల్చివేయించాడు. అమరవీరుల స్థూపం తాకే అర్హత ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి లేదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమరవీరుల స్థూపం పునర్నిర్మాణం కోసం ఉద్యమం చేస్తాం. శిలాఫలకంపై ఈటల రాజేందర్ పేరు ఉండ కూడదన్న ఉద్దేశంతోనే కౌశిక్ రెడ్డి కూల్చి వేయించారు. ఉద్యమకారులను కొట్టించిన వ్యక్తి కౌశిక్ రెడ్డి. అమరవీరుల స్థూపాన్ని కూల్చిన వ్యక్తిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. మహిళా గవర్నర్‌ను ఇష్టానుసారంగా మాట్లాడితే కనీసం చర్యలు తీసుకోలేదు. హుజూరాబాద్‌ను మంత్రి కేటీఆర్ కౌశిక్ రెడ్డికి అప్పజెప్పాలని చూస్తున్నారు. ఈటల రాజేందర్ పుణ్యాన కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి వచ్చింది. హుజూరాబాద్ 'సర్పంచ్‌లపై కౌశిక్ అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెడతారన్న నమ్మకంతో హుజూరాబాద్‌లో ఈటలను గెలిపించారు. ఇప్పుడు గుర్తింపు కోసం ఈటలను కౌశిక్‌రెడ్డి తిడుతున్నారని ఆరోపించారు. ఈటల రాజేందర్ పార్టీ మార్పు ప్రచారం మాత్రమే. బీజేపీలో మేము సంతృప్తికరంగా ఉన్నాం. బీజేపీలో ఈటలకు ప్రాధాన్యత లేదనేది అవాస్తవం. పదవుల కోసం ఈటల రాజేందర్ తల వంచరు, పాకులాడరు. నేను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయను అని ఈటల జమున స్పష్టం చేశారు. ఈటలను చంపేస్తామంటే మేం భయపడిపోమని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి మాటల వెనక సీఎం కేసీఆర్ ఉన్నారు. ఓటుతో ప్రజలు కేసీఆర్‌కు బుద్ధి చెప్తారు. కౌశిక్ రెడ్డిని కేసీఆర్ హుజూరాబాద్ ప్రజలపైకి ఉసిగొల్పారు. ఆయన హుజూరాబాద్‌లో అరాచకాలు సృష్టిస్తున్నారని జమున ఆరోపించారు.

మాది రైతుల టీమ్

అన్ని వనరులు ఉన్న మహారాష్ట్ర వెనుకబడింది: కేసీఆర్

కాంగ్రెస్, శివసేన, భాజాపాలకు అవకాశం ఇచ్చారు

మాకు అవకాశం ఇస్తే.. ఐదేళ్లలో తెలంగాణ తరహా అభివృద్ధి చూపిస్తాం

మహారాష్ట్ర సర్కోలీ సభలో కేసీఆర్

మహారాష్ట్ర జూన్ 27(యదార్థవాది)కేవలం ఐదారు సంవత్సరాల కాలంలోనే తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని బీఆర్ఎస్ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. అలాంటిది అన్ని వనరులు పుష్కలంగా ఉన్న మహారాష్ట్ర మాత్రం అభివృద్ధిలో వెనుకబడడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వనరులను ఉపయోగించుకుని ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. మంగళవారం మహారాష్ట్రలోని సర్కోలిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీటీమ్ అని ప్రచారం చేస్తున్నారని, తాను ఎవరికీ ఏ టీమ్ కాదు, బీ టీమ్ కాదని స్పష్టం చేశారు. రైతులంతా బీఆర్ఎస్ తో ఉంటే మిగతా పార్టీలే మనకు బీ టీమ్ లుగా మారుతాయని చెప్పారు. బీఆర్ఎస్ అంటే భారత్ పరివర్తన్ పార్టీ అని కేసీఆర్ కొత్త నిర్వచనం చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ 75 సంవత్సరాలలో 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పాలించిందని కేసీఆర్ చెప్పారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన భాజాపా అందరికీ మీరు అవకాశం ఇచ్చారని చెప్పారు. రైతులకు మంచి చేయాలని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన ఉంటే వీళ్లలో ఎవరైనా చేయగలిగే వారని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే లేని వాళ్లకు అధికారం కట్టబెట్టొద్దని అన్నారు. బీఆర్ఎస్ మాత్రమే రైతుల పక్షాన నిలుస్తుందని, అభివృద్ధి చేసి చూపెడుతుందని పేర్కొన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ ముందుకు వెళుతున్నామని కేసీఆర్ చెప్పారు.

ఏపీలో నాలుగేళ్ళ నరకం

కొత్త నిరసన కార్యక్రమంతో జనాల్లోకి టీడీపీ

దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు

హెచ్చరికలు జారీచేసిన ఐఎండీ

అమరావతిలో ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి

ఆర్ 5 జోన్ లో 47 వేల ఇళ్ల నిర్మాణం

ప్రతిపక్షాలను చూస్తే జాలేస్తుంది

- ఎన్నికల ముందు ఒక్కటయ్యే వారిని ప్రజలు ఆమోదించరు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ క్లీన్ క్వీప్ చేస్తుంది
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని

భోపాల్ జూన్ 27(యదార్థవాది)2014, 2019 ఎన్నికల్లో లేని భయం ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల్లో కనిపిస్తోందని, 2024లో బీజేపీకి ఓటేయాలనే ప్రజల సంకల్పాన్ని విపక్షాలు చూస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన బీజేపీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల పాట్నా వేదిక జరిగిన విపక్షాల సమావేశం గురించి ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక పార్టీలు రెచ్చిపోలేదని.. ఇప్పుడు శత్రువులంతా ఒక్కటయ్యారని ఆయన అన్నారు. ఒకరినొకరు తిట్టుకునే పార్టీలు ఇప్పుడు సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని ఆయన అన్నారు. వారిని చూస్తే జాలేస్తోందని ప్రతిపక్షాలపై ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల ముందు విపక్షాల ఐక్యతను ప్రధాని మోదీ కొట్టిపారేశారు. ప్రతిపక్షాల భయాల్ని చూస్తే 2024లో ప్రజలు మరోసారి బీజేపీకి ఓటేయాలనే సంకల్పం కనిపిస్తోందని మోడీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ క్లీన్ క్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు కొన్ని నెలలు ఉండటంతో ప్రతిపక్షాలు ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం 'గ్యారెంటీ' అనే పదం పాపులర్ అవుతోందని..

మిగతా 2లో..

పవన్‌కు అస్వస్థత

- ఆంధ్రప్రదేశ్ లో పొలిటికల్ హీట్ పుట్టిస్తున్న పవన్
- భీమవరం నేతలతో భేటీ వాయిదా

టికెట్ల వ్యవహారంలో ఎవరూ మాట్లాడవద్దు

- బిజెపి బలోపేతం కోసమే కెసిఆర్ పర్యటనలు
- కాంగ్రెస్ బలంగా ఉన్నచోట్లనే కెసిఆర్ సభలు
- బిఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తు ఉండబోదు
- తెలంగాణ నేతలతో స్ట్రాటజీ మీటింగ్‌లో రాహుల్

న్యూఢిల్లీ జూన్27(యదార్థవాది)కర్నాటక తరహాలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనే ఫార్ములాను రెడీ చేసుకోవాలని పార్టీ నేతలకు రాహుల్ గాంధీ సూచించారు. ఢిల్లీలో జరిగిన స్ట్రాటజీ కమిటీ మీటింగ్‌లో రాహుల్ గాంధీ పూర్తిగా ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి.ప్రజల ముందు ఎలాంటి అంశాలను పెట్టాలన్న అంశంపైనే ఎక్కువగా చర్చించినట్లుగా తెలుస్తోంది. ధరణి రద్దు హామీ విషయంలో ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ఉందని, ఆ హామీ గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ నేతలకు సూచించారు. తెలంగాణలో సుదీర్ఘంగా పరిష్కారానికి నోచుకోని పోడు భూములు, అసైన్డ్ భూములు, ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వంటి అంశాలపైనా పార్టీ నేతల అభిప్రాయాలను రాహుల్ గాంధీ అడిగి తెలుసు కున్నారు. తెలంగాణలో పార్టీ టిక్కెట్ల అంశం పూర్తిగా కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ చూసుకుంటుందని, టిక్కెట్ల అంశంపై ఒక్క నేత

మిగతా 2లో..

30 వేల కోట్ల ఆదాయం చేకూరేదన్నారు. సొంత ప్రయోజనాలతో రాష్ట్రానికి వేలకోట్ల నష్టం వస్తుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సైతం తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ ఆరోపణలపై ప్రజలకు కేసీఆర్ సమాధానం చెప్పాలని పలుమార్లు డిమాండ్ చేశారు.

బీజేపీకి బీఆరెస్ బీటీమ్

ముంబై జూన్ 27(యదార్థవాది) కేసీఆర్ ప్రసంగంపై శివసేన (యూబీటీ) నేత ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. కేసీఆర్ మహారాష్ట్రలోకి వచ్చి డ్రామా చేస్తున్నారని.. ఇలానే నాటకాలాడితే తెలంగాణలో కూడా అధికారం కోల్పోవడం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే విషయంపై మరింత మాట్లాడిన సంజయ్ రౌత్. మహారాష్ట్ర రాజకీయాలపై కేసీఆర్ ప్రభావం ఏ మాత్రం ఉండబోదని అన్నారు. ఇదే క్రమంలో ఇప్పటికే తెలంగాణలో బీఆరెస్స్ పార్టీ ప్రభావం తగ్గిపోతోంది అని చెప్పిన రౌత్. కేసీఆర్ మహారాష్ట్రలో పర్యటిస్తున్న రోజు అనేకమంది బీఆరెస్స్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఎద్దేవా చేశారు. ఇదే ఫ్లోర్ లో బీఆరెస్స్ పార్టీ అంటే బీజేపీకి బీ టీఅం అని అభిప్రాయపడిన ఆయన బీజేపీనే కేసీఆర్ ను మహారాష్ట్రకు పంపినట్లు అనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలను చూస్తే జాలేస్తుంది

మొదటిపేజీ తరువాయి..

ఈ మధ్య ఓ ఫోటో సెషన్ మీటింగ్ జరిగింది.. ఈ ఫోటోలు చూస్తే అందరూ కలిసి రూ. 20 లక్షల కోట్ల అవినీతి చేయడం గ్యారెంటీ అని అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల పాట్నా సమావేశాన్ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, టీఎంసీ, కాంగ్రెస్, ఎన్సీపీల ఉద్దేశిస్తూ.. ఆ పార్టీలకు అవినీతికి సంబంధించిన హామీ మాత్రమే ఉందని, ప్రజలు అవినీతిపరులను శిక్షించే హామీని అంగీకరిస్తారా..? లేక అవినీతి చేసే పార్టీల హామీని అంగీకరిస్తారా..? తేల్చుకోవాలని ప్రధాని సూచించారు.గత వారం పాట్నాలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ మొత్తం 17 పార్టీల నేతల సమావేశం అయ్యారు. 2024 ఎన్నికల్లో బీజేపీని, ప్రధాని మోడీని అడ్డుకునేందుకు ఐక్యంగా పోరాడాలని అన్ని పార్టీలు అనుకుంటున్నాయి. ప్రతిపక్షాల ఐక్యంగా బీజేపీ ఓడిరచాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన మరో సమావేశం వచ్చే నెలలో సిమ్లాలో జరగబోతోంది.

అమరావతిలో ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి

అమరావతి జూన్ 27 (యదార్థవాది) ఏపీలో అమరావతి స్థానంలో మూడు రాజధానుల వ్యవహారం తెరపైకి వచ్చినప్పటి నుంచి రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. అదే సమయంలో అమరావతిలోనూ పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో అమరావతిలో జగన్ సర్కార్ ఏ చిన్న నిర్ణయం తీసుకున్నా దానిపై వివాదాలు కూడా చెలరేగాయి. ఇలాంటి సమయంలో అమరావతి రాజధానిలో జగన్ సర్కార్ తీసుకున్న ఓ కీలక నిర్ణయానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. హైకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా కేంద్రం ఈ నిర్ణయం ప్రకటించింది. అమరావతి ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ వైసీపీ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని గతంలో అక్కడి స్థానికులు వ్యతిరేకించినా, విపక్షాలు కోర్టులకు వెళ్లినా హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా దీనిపై ప్రభుత్వానికి అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చాయి. అలాగే ఇళ్ల పట్టాల పంపిణీ తర్వాత అక్కడ పేదలకు ఇళ్ల నిర్మాణం కూడా వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్న వేళ కేంద్రం మాత్రం ఆమోదముద్ర వేస్తూ కీలక నిర్ణం తీసుకుంది. తాజాగా ఢల్లీలో జరిగిన సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అమరావతి ఆర్ 5 జోన్ లో పేదలకు 47 వేల ఇళ్ల నిర్మాణానికి ఆమోదముద్ర వేస్తూ కేంద్రం నిర్ణయించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం నుంచి అందిన ప్రతిపాదన మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. జగన్ సర్కార్ అడిగిన నెల రోజుల్లోపే కేంద్రం దీనికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. వాస్తవానికి హైకోర్టు, సుప్రీంకోర్టులు గతంలో అమరావతిలో తుదితీర్పుకు లోబడి ఇళ్ల పట్టాల కేటాయింపు, వాటిలో ఇళ్ల నిర్మాణం ఉంటుందని చెప్పాయి. అయితే కేంద్రం మాత్రం అవేవీ పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఊరటనిచ్చేలా ఈ ఇళ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. అమరావతి ఆర్5 జోన్ లో పేదలకు 47 వేల ఇళ్ల నిర్మాణం కోసం మొత్తం రూ.705 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.1.5 లక్షలు ఇవ్వనుండగా రాష్ట్రం రూ.30 వేలు ఖర్చు చేయబోతోంది. ఇప్పుడు కేంద్రం ఈ మొత్తం ఇచ్చేందుకు అంగీకారం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా అడుగులు వేయబోతోంది.

మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి మృతి

తెలంగాణ రైతాంగ పోరాటంలో తనదైన ముద్ర

హైదరాబాద్,జూన్27 (యదార్థవాది): రాజ్యసభ మాజీ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి ఈ ఉదయం స్వల్ప అస్వస్థతతో హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. సిద్దిపేట జిల్లా చిట్టాపూర్‌కి చెందిన రామచంద్రారెడ్డి తొలితరం కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారు. సిటీ కాలేజీలో పట్టభద్రులైన రామచంద్రారెడ్డి తర్వాత రాజకీయాల్లో పూర్తి కాలం పనిచేశారు. స్వగ్రామం చిట్టాపూర్ సర్పంచ్‌గా, దుబ్బాక సమితి అధ్యక్షుడిగా, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, అప్పటి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా, దొమ్మాట ఎమ్మెల్యేగా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా, రాజ్యసభలో ఆ పార్టీ నేతగా, రాజ్యసభ హామీల అమలు స్థాయి సంఘం సభ్యుడిగా, వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించారు రామచంద్రారెడ్డి. ఈమధ్య భారత్–చైనా మిత్రమండలికి అధ్యక్షుడిగా, %జ R% ఫౌండేషన్, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు వంటి సంస్థలకు సభ్యుడిగా సేవలందించారు. లోక్‌సత్తాలో కూడా కొంతకాలం కలిసి పని చేశారు రామచంద్రారెడ్డి. 70 ఏళ్ల పాటు రాజకీయాలలో క్రియాశీలంగా పనిచేసి మచ్చలేని వ్యక్తిగా పేరుపొందారు. సోలిపేట రామచంద్రారెడ్డికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి చిన్న కూతురును తమ పెద్ద కొడుకు వెంకటేశ్వర్ రెడ్డికి చేసుకున్నారు. రామచంద్రారెడ్డి మృతదేహాన్ని బంజారా హిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్ లో ఉంచారు. ఈ సాయంత్రం 4 గంటలకు ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయి.

చేసుకుంది. బీఆర్ఎస్ టార్గెట్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బిడ్డ గెలవాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ప్రజలు గెలవాలంటే బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు హాట్ కామెంట్స్ చేశారు. సాధారణంగా ప్రధాని మోదీ పేరు ఎత్తకుండా పరోక్షంగా విమర్శిస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఏకంగా సీఎం కేసీఆర్, ఎంఎల్సీ కవిత పేర్లు ప్రస్తావించి మరీ ఎటాక్ చేశారు. మొత్తంగా తెలంగాణలో కేసీఆర్ సర్కారును గద్దె దించాలని అర్థం వచ్చేలా స్పష్టమైన వైఖరిని కనపరచడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మొదటిసారి కేసీఆర్‌పై మోదీ ప్రత్యక్షంగా విమర్శలు గుప్పించారని చర్చించుకుంటున్నారు. కాగా మధ్యప్రదేశ్ అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టారు. ఇందులో భాగంగా బీజేపీ పలు కార్యక్రమాలను నిర్వహించింది. మంగళవారం నిర్వహించిన పలు ఈవెంట్స్‌లో ప్రధాని మోదీ సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ఉమ్మడి పౌర స్మృతిపైనా మాట్లాడారు. కుటుంబంలో ఒకరికి ఓ రూల్... ఇంకొకరికి ఇంకో రూల్ ఉండదు కదా. ఇంట్లో

కుని వచ్చిన తర్వాత ఆయన పాల్గొన్న తొలి బహిరంగ సభలోనే బీజేపీ కోర్ సిద్ధాంతాల్లో ఒకటైన ఆచరణలో తీసుకురావాలనే ఉన్న ఆకాంక్ష ఉన్న యూనిఫాల్ సివిల్ కోడ్ ఉమ్మడి పౌరస్మృతి గురించి మోదీ మాట్లాడారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకించే వారిపై ధ్వజమెత్తారు. ఒక దేశంలో రెండు చట్టాలు ఎలా నడుస్తాయని ఆయన ప్రశ్నించారు. 'ట్రిపుల్ తలాక్ ఇస్లాం నుండి విడదీయరానిది. అయితే, ఈజిప్ట్, ఇండోనేషియా, ఖతార్, జోర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి ముస్లిం మెజారిటీ దేశాలలో దీనిని ఎందుకు పాటించడం లేదు అని ప్రశ్నించారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో భాగమైన యుసిసి గురించి ప్రస్తావిస్తూ.. ఒక కుటుంబంలోని వేర్వేరు సభ్యులకు వేర్వేరు నిబంధనలు ఉండడం సరికాదు. ఒక దేశం రెండు చట్టాలపై నడవదు' అని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా ఆయన 90 శాతం ముస్లింలు ఉన్న ఈజిప్టు 80 నుంచి 90 ఏళ్ల క్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిందని గుర్తు చేశారు. అలాగే 'ట్రిపుల్ తలాక్ కోసం వాదించేవారు.. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాదిస్తారు. వారి వాదనల వల్ల ముస్లిం కుమార్తెలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మోడీ అన్నారు. కాగా, ఈ వర్చువల్ సమావేశంలో ముస్లిం మహిళల నుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ.. 'ట్రిపుల్ తలాక్ కేవలం

మహిళలకు సంబంధించింది కాదు. మొత్తం కుటుంబాలను కూడా నాశనం చేస్తుంది. ట్రిపుల్ తలాక్ చెప్పి ముస్లిం మహిళను తిరిగి వారి పుట్టింటికి పంపించడంతో.. ఆమె తల్లిదండ్రులు, సోదరులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తలాక్‌ని సమర్థించేవారంతా.. ముస్లిం కుమార్తెలను అణచివేయడానికే ట్రిపుల్ తలాక్ ఉచ్చును వారి మెడకు వేలాడదీయాలనుకుంటున్నారు. అయితే స్వార్థరాజకీయాలకు భిన్నంగా ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు బిజెపికి, మోడీకి అండగా నిలుస్తున్నారు. కేవలం తమ ప్రయోజనాల కోసమే కొంతమంది రెచ్చగొడుతున్నారు. ఏ రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం వారిని రెచ్చగొట్టి నాశనం చేస్తున్నాయో భారతీయ ముస్లింలు అర్థం చేసుకోవాలి. మన రాజ్యాంగం కూడా పౌరులందరికీ సమాన హక్కుల గురించి చెబుతుంది. యుసిసిని అమలు చేయాలని సుప్రీం ధర్మాసనం కూడా కోరిందన్నారు.

5 వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కరోజులోనే ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. భారతీయ రైల్వే ఒక్కరోజులో 5 వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించడం ఇదే మొదటిసారి. అంతకుముందు ఒకే రోజు రెండు వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించిన రికార్డ్ ఉంది. ఈసారి ఏకంగా ఐదు వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించింది భారతీయ రైల్వే. మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ భోపాల్‌లోని రాణీ కమలాపతి రైల్వేస్టేషన్ నుంచి ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అందులో రెండు రైళ్లను ప్రత్యక్షంగా ప్రారంభించగా, మరో మూడు రైళ్లను వర్చువల్ ఈవెంట్ ద్వారా ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో రెండు, కర్నాటకలో ఒకటి, బీహార్ , రa◌ార?◌ండ్ రాష్ట్రాలను కనెక్ట్ చేస్తూ ఒక రైలు, ముంబై–గోవా రూట్‌లో మరో వందే భారత్ ట్రైన్ ప్రారంభమైంది. ఇప్పటివరకు భారతదేశంలో 18 వందే భారత్ రైళ్లు తిరుగుతుండగా, తాజాగా ప్రారంభించిన ఐదు వందే భారత్ ట్రైన్స్‌తో ఈ సంఖ్య 23కి చేరుకుంది.తాజాగా ప్రారంభమైన వందే భారత్ రైళ్ల రూట్స్ చూస్తే మధ్యప్రదేశ్‌లో ఒకే రోజు రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభం అయ్యాయి.

టికెట్ల వ్యవహారంలో ఎవరూ మాట్లాడవద్దు

మొదటిపేజీ తరువాయి..

కూడా ఎలాంటి ప్రకటన చేయవద్దని రాహుల్ గాంధీ ఆదేశించినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో చాలా మంది కాంగ్రెస్ నేతలు తమ అసంతృప్తి స్వరాన్ని వినిపించేందుకు ప్రయత్నించి నట్లుగా తెలుస్తోంది. అయితే రాహుల్ గాంధీ మాత్రం ఎవర్నీ నోరు మెదపనీయలేదని అంటున్నారు. తమపై పార్టీలో దుష్ప్రచారం చేస్తున్నారని స్ట్రాటజీ మీటింగ్ లో తేల్చుకుంటామని సమావేశానికి వెళ్లే ముందు మీడియాతో కూడా ప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి వంటి వారు నోరు మెదపలేకపోయారు. ఓ దశలో జగ్గారెడ్డి ఏదో మాట్లడటానికి ప్రయత్నించడంతో తెలంగాణ పార్టీలో ఎవరెవరు ఏమిటో తనకు పూర్తిగా తెలుసని ఏమీ చెప్పాల్సిన పని లేదని స్పందించినట్లుగా తెలుస్తోంది. మరో వైపు రేణుకా చౌదరి కూడా ఏఐసిసి సెక్రటరీగా ఉన్న నదీమ్ అనే నేతను తీసేయడంపై ప్రశ్నించారు. కొన్ని కారణాల వల్ల తీసేశామని దానిపై డిస్కషన్ అవసరం లేదని

రాహుల్ చెప్పడంతో ఆమె కూడా సైలెంట్ అయినట్లుగా చెబుతున్నారు. తెలంగాణలో పొత్తుల విషయంలో రాహుల్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌తో పొత్తు అనే ప్రశ్నే ఉండదని తేల్చి చెప్పారు. జాతీయ స్థాయి విపక్షాల కూటమిలో కూడా బీఆర్ఎస్ పార్టీ ఉండబోదని చెప్పారు. బీజేపీతో కలిసి ఉందని ఆ పార్టీ బీజేపీకి బీ టీంగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయాన్ని రాహుల్ గాంధీ వ్యక్తం చేశారు. పార్టీలో పదవుల అంశంపైనా రాహుల్ సమీక్షించారు. ఖాళీగా ఉన్న బూత్ ఇంచార్జ్‌లు.. ఇతర పదవులను ఐదు రోజుల్లో భర్తీ చేయాలని పార్టీ నేతలకు రాహుల్ సూచించారు. వచ్చే 120 రోజుల్లో ఏం చేయాలన్నది ముందుగానే డిసైడ్ చేసుకుని ఆ ప్రకారం ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. రాహుల్ గాంధీతో సమావేశం పూర్తి గా పార్టీ పని తీరు నేతల పని తీరుపైనే ప్రధానం గా జరిగింది. కంప్లెంట్లు తీసుకోవడానికి దానిపై చర్చ పెట్టడానికి రాహుల్ ఆసక్తి చూపించలేదు. పైగా తనకు అందరి గురించి తెలుసని చెప్పడంతో.. కంప్లెంట్లతో వెళ్లిన నేతలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయని అంటున్నారు. ఇదిలావుంటే తెలంగాణలో నేతలందరూ కలిసికట్టుగా పని చేస్తారని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మానిక్ రావ్ థాక్రే తెలిపారు. మంగళవారం ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే సమావేశం నిర్వహించారు. అనంతరం మానిక్‌రావ్ మీడియాతో మాట్లాడు తూ 100 శాతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు సిద్ధం కావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగిందని, రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు కోపంగా ఉన్నారన్నారు. పదేళ్ల తర్వాత కూడా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను కేసీఆర్ కుటుంబం లూటీ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేయాల్సిన అంశాలపై చర్చించామన్నారు. కాంగ్రెస్‌తో తెలంగాణ వికాస్ ఉంటుందని చెప్పారు. కేసీఆర్, బీఆర్ఎస్ అన్ని రాష్ట్రాల్లో బీజేపీతో జత కడుతుందని తెలిపారు. మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ గట్టిగా ఉన్న చోట బీజేపీకి లాభం చేసేలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మానిక్‌రావ్ థాక్రే విమర్శలు గుప్పించారు.

పవన్ కు అస్వస్థత

భీమవరం జూన్ 27 (యదార్థవాది) జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. వారాహి విజయ యాత్ర సాగిస్తున్న జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కాస్త అస్వస్థతతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైసీపీని గద్దె దించడం కోసం వారాహి యాత్రను ప్రారంభించిన పవన్ కళ్యాణ్ యాత్రలో భాగంగా జగన్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కోన సీమ జిల్లాల్లో జోరుగా వారాహి యాత్రను కొనసాగిస్తున్న పవన్ వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే టార్గెట్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పుట్టిస్తున్నారు. నరసాపురంలో వారాహి యాత్రను సాగించిన పవన్ కళ్యాణ్ నేడు స్వల్ప అస్వస్థతతో బాధపడుతున్నారు.ఈ యాత్రలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న ఆయన పెదఅమిరం లోని నిర్మలా దేవి ఫంక్షన్ హాల్ లో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఉపవాస దీక్షలో ఉండడంతో నీరసించి పోయి స్వల్ప అస్వస్థతకు గురైనట్టు సమాచారం. ఈ క్రమంలోనే పవన్ అనారోగ్యం కారణంగా ఉదయం 11 గంటలకు నిర్వహించవలసిన భీమవరం నియోజకవర్గం నేతల సమావేశాన్ని వాయిదా వేశారు. ఇక ఈ సమావేశాన్ని మధ్యాహ్నం తర్వాత నిర్వహించనున్నట్టు జనసేన నాయకులు చెబుతున్నారు. ఇలా ఉంటే ఇతర పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు నేడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. ఇదిలా ఉంటే అసలు షెడ్యూల్ ప్రకారం ఈ రోజు పవన్ కళ్యాణ్ ఉదయం 11 గంటలకు భీమవరం నియోజకవర్గం నేతలతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. సాయంత్రం బహిరంగ సభ నిర్వహించాల్సి ఉంది. కానీ పవన్ కళ్యాణ్ అనారోగ్యం కారణంగా షెడ్యూల్లో స్వల్ప మార్పులు చేశారు. పవన్ కళ్యాణ్ అస్వస్థత నేపథ్యంలో జనసైనికులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, పవన్ కళ్యాణ్ తన యాత్రను తిరిగి కొనసాగిస్తారని జనసేన నేతలు చెబుతున్నారు. కాగా ఏపీ ప్రజలను వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని పదేపదే కోరుతున్నారు పవన్ కళ్యాణ్.

దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు

న్యూఢిల్లీ, జూన్27 (యదార్థవాది) దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. మంగళ, బుధవారాల్లో 24 గంటల వ్యవధిలో 115.5 మిల్లీమీటర్లకు మించి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ముంబయి, శాటిలైట్ నగరాలతో సహా కొంకణ్ ప్రాంతంలో రుతుపవనాలు ఉత్తర దిశగా కదులుతున్నందున మరింత బలపడే అవకాశం ఉందని పూణేలోని ఐఎండీ సీనియర్ శాస్త్రవేత్త కేఎస్ హోసలికర్ తెలిపారు. ఫలితంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయనీ, కొంకణ్, విదర్భ, మధ్య మహారాష్ట్రలకు కూడా హెచ్చరికలు జారీ చేయనున్నట్టు తెలిపారు. రాబోయే 4, 5 రోజుల్లో తూర్పు మధ్య, వాయవ్య, పశ్చిమ భారతదేశంలో చురుకైన రుతుపవనాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు గుజరాత్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, పశ్చిమ హిమాలయ ప్రాంతంలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు ఉత్తర అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలకు, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లోని మరికొన్ని ప్రాంతాలకు, జమ్మూ, కాశ్మీర్, లడఖ్ లోని మిగిలిన ప్రాంతాలకు రుతుపవనాలు సోమవారం విస్తరించాయని తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు గుజరాత్, రాజస్థాన్ లోని మరికొన్ని ప్రాంతాలు, హర్యానా, పంజాబ్ లోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ తెలిపింది. తూర్పు.. దానిని ఆనుకుని ఉన్న ఈశాన్య భారతంలో వచ్చే 5 రోజుల పాటు ఉరుములు, మెరుపులతో తేలికపాటి, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జూన్ 29, 30 తేదీల్లో అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ లలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రానున్న 2 రోజుల్లో తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, ఈశాన్య భారతదేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటనలో తెలిపింది. వాయవ్య భారతదేశంలో, పశ్చిమ హిమాలయ ప్రాంతం, వాయువ్య భారతదేశంలోని మైదానాలలో రాబోయే 5 రోజుల్లో తేలికపాటి, మోస్తరు నుండి విస్తృతమైన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జూన్ 29న తూర్పు రాజస్థాన్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు.. జూన్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 27న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రాబోయే 3, 4 రోజుల్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, విదర్భలలో తేలికపాటి నుంచి విస్తృతమైన వర్షాలు, ఉరుములు మెరుపులతో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ భారతదేశంలో, రాబోయే 5 రోజులలో తేలికపాటి నుండి చాలా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే 2 రోజులలో ఈ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. జూన్ 27 న కేరళ, మాహేలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 26 నుంచి 30 వరకు కోస్తా కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జూన్ 29, 30 తేదీల్లో దక్షిణ ఇంటీరియర్ కర్ణాటకలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అలాగే, రానున్న 5 రోజుల్లో పశ్చిమ భారతంలో తేలికపాటి నుంచి మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జూన్ 26 నుంచి 30 వరకు కొంకణ్, గోవా, గుజరాత్ రాష్ట్రం, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఏపీలో నాలుగేళ్ళ నరకం

అమరావతి,జూన్27 (యదార్థవాది) కొత్త నిరసన కార్యక్రమంతో టీడీపీ నేతలు కార్యకర్తలు జనాల్లోకి వెళ్లనున్నారు. ఇంతకీ ఆ కార్యక్రమం పేరు ఏమిటంటే నాలుగేళ్ళ నరకం. జగన్మోహన్ రెడ్డి పాలనలో జనాలు పడుతున్న అవస్తలను అనుభవిస్తున్న నరకాన్ని ఉదాహరణలతో సహా చూపేందుకే ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు మొదలు పెట్టబోతున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామీణప్రాంతాల నుండి పట్టణాలు నగరాల వరకు ప్రతిరోజు నిర్వహించబోతున్నారు. వైసీపీ నేతల కారణంగా బాధలుపడిన జనాలను పోలీసులు తదితర విభాగాల కారణంగా ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందులను హైలైట్ చేయటమే టార్గెట్. అధికారపార్టీ నేతలు ముఖ్యంగా ఎస్సీ బీసీలతో పాటు దళిత వర్గాల మీద చేస్తున్న దాడులను వివరించబోతున్నారు. మహిళల మీద పెరిగిపోతున్న హత్యాచారాలను ప్రస్తావించాలని చంద్రబాబు తమ్ముళ్ళకు ఆదేశించారు. నాలుగేళ్ళల్లో జరిగిన అకృత్యాల వివరాలను ఊరూరా వివరించబోతున్నారు. జగన్ హయాంలో జనాల పరిస్ధితి ఎలాగ తయారయ్యిందో వివరించటమే లక్ష్యంగా తమ్ముళ్ళంతా పర్యటించబోతున్నారు. సామాజికవర్గాల వారీగా బాధితుల వివరాలను ప్రకటించబోతున్నారు. అలాగే అధికారపార్టీ నేతల భూకబ్జాలను దౌర్జన్యాలను కూడా వివరించబోతున్నారు. పేదలకు చెందిన భూములను వైసీపీ నేతలు ఆక్రమించుకున్న వివరాలను కూడా చదివి వినిపించాలని అధినేత ఆదేశించారు. నాలుగేళ్ళ వైసీపీ అన్యాయాలను జగన్ నేతృత్వంలో దిగజారిన లా అండ్ ఆర్డర్ పరిస్ధితిని వివరించ బోతున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న నేపధ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రకరకాల కార్యక్రమాలతో జనాల్లోకి వెళ్ళటమే లక్ష్యంతో చంద్రబాబు కార్యక్రమాన్ని డిజైన్ చేశారు. అధినేత తీరుచూస్తుంటే మరో పదినెలల పాటు నేతలు కార్యకర్తలందరినీ జనాల్లోనే ఉండేట్లుగా ప్లాన్ చేసినట్లు కనబడుతోంది. తొందరలోనే మరిన్ని కార్యక్రమాలతో జనాల్లో చొచ్చుకుపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు జగన్ వినూత్న కార్యక్రమాలతో మంత్రులు ఎంఎల్ఏలు నేతలను జనాల్లోనే ఉండేట్లుగా కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కూడా ఇందులో భాగమే. జూలై1వ తేదీనుండి మొదలవ్వబోయే జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రులు ఎంఎల్ఏలు మండలాలు కేంద్రాలుగా పర్యటించబోతున్నారు.ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు కార్యక్రమాలు లబ్దిదారులకు అందుతున్నది లేనిది తెలుసుకోవటమే లక్ష్యం. పథకాలు అందని వాళ్ళకే వర్తింపచేయాలని జగన్ ఆదేశించారు. కాబట్టి జగన్ కార్యక్రమానికి విరుగుడుగా చంద్రబాబు నాలుగేళ్ళ నరకమనే కార్యక్రమాన్ని రూపొందించారు.

బనగానపల్లె, జూన్ 27 (యదార్థవాది) కొలిమిగుండ్ల మండలంలోని పెద్ద వెంతుర్ల గ్రామంలో 21 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, అంగన్వాడి కేంద్రాలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఇరువురు సంయుక్తంగా కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం నాడు ఘనంగా ప్రారంభించారు. అనంతరం పెద్ద వెంతుర్ల, కమ్మవారి పల్లి గ్రామాలలో కడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పుస్తకాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధోనీఆల్ప్రెడ్,ఎంపిడిఓ ప్రసాద్ రెడ్డి,వికార్వో రామమోహన్, వైసీపీ మండలఅధ్యక్షుడుఅంబటిగురువురెడ్డి,పేరం సత్యనారాయణ రెడ్డి, పెద్ద వెంతుర్ల గ్రామ వైసిపి నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, సర్పంచ్ కొండయ్య, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,మొలకరాజారెడ్డి,నందీపాడుగురెడ్డి,జగన్,సర్పంచ్ రామాంజనే యులు,గిరి,శివ,బాపూజీ,ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత

తిరుపతి, జూన్ 27 (యదార్థ వాది) తిరుపతి నగరంలో అనాధికారిక నిర్మాణాలను ముందే గుర్తించి నోటీసులు ఇచ్చి నిర్మాణాలను ఆపాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేని భవన నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది గుర్తించి నోటీసులు జారీ చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పెండింగ్ లో వున్న టి.డి.ఆర్. బాండ్లు త్వరగా అందజేయాలన్నారు. అదేవిధంగా నగరంలో ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని, ట్రేడ్ లైసెన్సు లను రెనెవ్యుల్ చేయించడం, కొత్త దుఖాణాలకు ట్రేడ్ లైసెన్సు లు తీసుకునేల తగు చర్యలు చేపట్టాలన్నారు. అడ్వర్టైజింగ్ బాకాయిలపై దృష్టి సారించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ బాల సుబ్రహ్మణ్యం, టి.పీ.ఓ.లు,ప్లానింగ్ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగిర్ లో కాంగ్రెస్ యాత్ర

రాజేంద్రనగర్, జూన్ 27 (యదార్థవాది): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పి.కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కిష్టారెడ్డి నగర్ కర్వాల్ హెూమ్ డ్రీమ్ హెూమ్స్ గంధంగూడ ఓల్డ్ విలేజ్ లో కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ప్రజలకు లబ్ధి పొందే హామీల గురించి వివరించిన రాజేంద్రనగర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంతోషంగా జీవించారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు సంతోషాన్ని దూరం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మహిళలు ఎక్కడ ప్రయాణించిన ఉంచిత బస్సు ప్రయాణం 500 రూ. లకే వంట గ్యాస్ అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత హెూమియో వైద్య శిబిరం

రాజేంద్రనగర్, జూన్ 27 (యదార్థవాది): శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో గల జిమ్స్ హెూమియోపతి మెడికల్ కళాశాల ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో 28 వ తేదీన బుధవారం 10 గ.. నుంచి 1 గ.. వరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేలు గ్రామంలోని అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలు ఆవరణలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ పెద్ద కోరని బాల్ రాజ్ ఓప్రకటనలో తెలిపారు.కావున ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ బుధవారం జలుబు దగ్గు జ్వరం కీళ్ల నొప్పులు మధుమేహం ఉబ్బసం గొంతు ఎముకల సమస్యలు కిడ్నీ సమస్యలు స్త్రీ సంబంధిత అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

మహాలక్ష్మి పండగకు ముహూర్తం

గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పణ

రుద్రూర్, జూన్ 27 (యదార్థవాది) మండల కేంద్రంలోని రుద్రూర్ గ్రామంలో మహాలక్ష్మి పండగ సందర్భంగా గ్రామ పెద్దలు వెంకటేశ్వరావు దేశాయ్ ఆధ్వర్యంలో మంగళవారం మహాలక్ష్మి పండగ ముహూర్తం చేశారు. వెంకటేశ్వర దేశాయ్ ఇంటి దగ్గర నుండి భాజా భజంత్రిలతో అన్ని కుల పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు ఊరేగింపుగా పిల్లి గైని, అంబేమ్ గైని, కోటగిరి గైని, బోధన్ గైన్ ల వద్ద పూజలు నిర్వహించి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మెన్ పత్తి రాము, బి ఆర్ స్ మండల్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్,కోడే సుభాష్, బౌటే గజేందర్,బి ఆర్ స్ నాయకులు అక్కపలి నాగేందర్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పోతురాజులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుమారుడు పట్టుం రినీష్ రెడ్డి యువతకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు నేడు బుధవారం నగదు, బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. రినీష్ రెడ్డి ఆధ్వర్యంలో విలియం మూన్ పాఠశాల నుండి సుమారు ఏడు వేల ద్విచక్ర వాహనాలతో నియోజకవర్గంలోని యువకులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చేరుకుంటారని అన్నారు.మైదానంలో కొన్ని రోజుల క్రితం జరిగిన పిఎంఆర్క్రికెట్టోర్నమెంట్లోగెలుపొందినవిజేతలకుసగదు, బహుమతు లు అదేవిధంగా ప్రశంస పత్రాలనుక్లాసిక్గార్డెన్లో సమావేశం నిర్వహించి అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా క్రీడలు ఆడే యువకులకు అవసరమగు సహకారాలు అందించడానికి అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.పిఎంఆర్ట్రస్టుద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల, నాయకులు మసూద్, కౌన్సిలర్లు అబ్దుల్ రజాక్, ప్రవీణ్ గౌడ్, రాము, ఎంపిటీసీ శ్రీనివాస్, యువనాయకులు తాండ్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం..మహిళా వైద్య శిబిరం

మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అనూష

తాండూరు, జూన్ 27 (యదార్థవాది): జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆదేశానుసారం యాలాల మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అనుష వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలు ఉన్న మహిళలకు ప్రయోగశాలలో ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మాత్రలు ఔషధాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అవసరమగు వ్యాధి నిర్ధారణ పరీక్షలకు జిల్లా కేంద్రంలోని (తెలంగాణ టీ హబ్ లో) తెలంగాణ ప్రయోగశాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి, నగర ఆసుపత్రికి తరలించి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 56 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసి అవసరమగు మాత్రలు ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో తాండూరు పట్టణ కేంద్రం నుండి 11 మంది మహిళలు, బషీరాబాద్ మండలం నుండి 12 మంది మహిళలు, 33 మంది యాలాల మండల పరిధిలోని మహిళలు ఆరోగ్య మహిళా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. 4గురు మహిళలకు వికారాబాద్ ఏరియా ఆసుపత్రి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు.

ఓటర్ల జాబితాకు సహకరించండి

తిరుపతి ఎన్నికల అధికారి హరిత

తిరుపతి, జూన్ 27 (యదార్థవాది): తిరుపతి నియోజవర్గంలో ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేరికలపై సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం గుర్తింపు కల్గిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలైలో ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులకు అవకాశం కల్పిస్తూ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ మన తిరుపతి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు కోసం జూలై 21వ తేది నుండి ఆగష్టు 21 వరకు బిల్వోస్ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలిస్తారన్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ ప్రతినిధులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సక్రమంగా వుండేలా చూడాలని, ఇంటి నంబర్లు క్రమపద్ధతిలో వుండాలని, కొత్త ఓటర్ల నమోదుకు ప్రచారం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిటి జీవన్, వైసిపి, తెలుగుదేశం, బిజేపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పెద్దపల్లి, జూన్ 27 (యదార్థవాది): కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మగుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ జనగామ రవి దంపతులు బాల బాలికలకు రూ. 2,100 విలువైన రాత పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల పిల్లలకు మిఠాయిలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు, డిజిటల్ పరికరాలతో అనుభవం, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాల అభివృద్ధికి,పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా వారి సేవలను ఆయన కొనియాడారు. డ్యూయల్ డెస్కు, పచ్చని చెట్లు, ఆకర్షనీయమైన తరగతి గదులతో పాఠశాలను అందంగా తయారు చేశారన్నారు. శ్రీరాంపూర్ గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎల్లమ్మ గుడి వైపున గల ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి గుణాత్మక విద్యతోపాటు సకల సౌకర్యాలు పొందాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ కష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకూడదని, పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఆయన పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు రాత పుస్తకాలు అందజేసిన డాక్టర్ జనగామ రవిని ఈర్ల సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జనగామ రవి దంపతులు, వార్డు సభ్యులు దంతనపల్లి సుమలత రాజేందర్, వడ్లూరి రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

లోకల్ నాన్ లోకల్.. ఓడిపోయే వ్యక్తుల మాటలు

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు

చిగురుమామిడి జూన్ 27 (యదార్థవాది) అంచలంచలుగా ఎదిగిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను లోకల్ నాన్ లోకల్ అంటూ విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో పట్టు లేకనే,దమ్ము ధైర్యం లేకనే మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పసలేని విమర్శలు చేస్తున్నారని రామకృష్ణారావు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ రెండుసార్లు ప్రజల చేత ఎన్నుకోబడ్డారని గుర్తు చేశారు. ప్రవీణ్ రెడ్డి హయంలో హుస్నాబాద్ లో అభివృద్ధి చేసింది ఏమీ లేదని, ఓట్ల కోసం నోట్ల కోసం ప్రాజెక్టులు ప్రారంభించి వదిలేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని, స్వార్థపూరిత రాజకీయాలు చేసే కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వెనుకబడ్డ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ను సస్యశ్యామలం చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్ కుమార్ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి అభివృద్ధి చేయలేక,టిఆర్ఎస్ లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఒక్కరోజు మాట్లాడని ప్రవీణ్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని దుయ్యబట్టారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ హైట్రిక్ విజయం సాధిస్తారని ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే దిక్సూచిలా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి,జెడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్,గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరిఖని, జూన్ 27 (యదార్థవాది): రాబోవు బక్రీద్, తొలి ఏకాదశి, మరియు బోనాల జాతర పండుగ సందర్భంగా ముస్లిం, హిందూ మత పెద్దలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బక్రీద్, తొలి ఏకాదశి, బోనాల జాతరపండుగలనుప్రశాంతమైనవాతావరణంలో నిర్వహించుకో వడానికి ముస్లిం, హిందూ మత పెద్దల సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధ నిషేధించడం జరిగిందని తెలిపారు. గోవధ చేసే వారిపై, గోవులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకో వలని, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. బక్రీద్, తొలి ఏకాదశి, బోనాల జాతర పండుగలలో సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే సమ్మవద్దని తెలిపారు. పుకార్లను సృష్టించి ఎవరైనా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

ఎఎన్ఎం ఉద్యోగాలకు... దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్, జూన్ 27(యదార్థ వాది) అవుట్ సోర్సింగ్ పద్ధతి ప్రకారం ఏఎన్ఎం ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఫ్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో 2023, 24 సంవత్సరానికి గాను ఏఎన్ఎం ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తులు కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగానికి 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండి, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలో 18 నెలల పాటు ఏఎన్ఎం శిక్షణ పొందిన వారు అర్హులని, లేదా సమానమైన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అవసరమైన అన్ని పత్రాలతో ఆఫ్లైన్ వెబ్సైట్ ద్వారా జులై నెల మూడో తేదీ నుండి, జులై 13వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి



అడ్డగూడూరు, జూన్ 27 (యదార్థవాది) : సూర్యాపేట జిల్లా తిరుమల గిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలోఈ నెల 29, తేదీన నిర్వహించే ప్రగతి నివేదన సభ కు,తెలంగాణ ఐటి, మునిసిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా విచ్చేస్తు న్నారు, ఇట్టి ప్రగతి నివేదన సభ కు అడ్డగూడూర్ మండలం లోని అన్ని గ్రామాల నుండి రైతు లు, మహిళలు, యువకులు, బిఆర్ ఎస్,అన్ని శాఖల అధ్యక్షులు కార్యదర్శులు,నాయకులు, పాల్గొనాలని విజయవంతం చేయాలనీ అడ్డగూడూర్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో అడ్డగూడూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.అడ్డగూడూర్ స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ అడ్డగూడూర్ పట్టణం నుండి 500 వందల మంది బయలుదేరి ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు మద్దతుగా ఉండాలని అన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు.. నందమూరి సుహాసిని

హైదరాబాద్, జూన్ 27 (యదార్థవాది): తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నందమూరి సుహాసిని ఆహ్వానించిన మధిర నియోజకవర్గ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,మధిర నియోజకవర్గ టిడిపి బృందం.మంగళవారం హైదరాబాద్ నందమూరి సుహాసిని నివాసంలో ఆమెను కలిసిన టిడిపి బృందం ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం, రాయన్నపేట,మధిర మండలంలోని మాటూరు పేట,ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామాలలో ఎన్టీ రామారావు విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు విగ్రహం నిర్మాణం పూర్తిచేసుకున్నా నేపథ్యంలో తమరు విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ నందమూరి సుహాసిని షెడ్యూల్ చూసుకొని త్వరలో విగ్రహావిష్కరణకు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు,మధిర రూరల్ మండలం కన్వీనర్ మార్పీడి పుల్లారావు,చింతకాని మండల కన్వీనర్ నున్న తాజుద్దీన్, ఎర్రుపాలెం మండల కన్వీనర్ దోమండల సామేలు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మెర్తాడ్, జూన్ 27 (యదార్థవాది): ప్రజానీలయంలో సునీల్ యువసేన నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పాలేపు నర్సయ్య మాట్లాడుతు నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాలు చేసిన మంత్రి పచ్చలనడుకుడ చెక్ డ్యాం వద్ద వస్తే మా నాయకుడు సునీల్ కుమార్ అక్కడకు వచ్చి ప్రజల ముందు చర్చిస్తారని తెలిపారు. మెర్తాడ్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీల గురించి బాగా మాట్లాడుతున్నారని నిన్న మీడియా సమావేశంలో మాట్లాడిన నాయకులు ఏ పార్టీల నుండి వచ్చారో వెనకకు చూసుకోవాలి అన్నారు. లక్కీ డ్రాలు, ఇసుక దందాలు చేసిన వారు సుద్దాపుస మాటలు మాట్లాడితే ప్రజలు నవ్వుతున్నారన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని మా నాయకుడు చెప్పాడు ఒకే కాంటాక్టర్‌కు పనులు అప్పజెప్పడం వెనుక ఉన్న రహస్యాలు ప్రజలందరికీ తెలుసని అన్నారు. మా నాయకుడు ప్రజలకోసం పని చేసేవాడని,ప్రజల కొరకు ఖచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాడని వారు తెలిపారు. కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండల శాఖ ఆధ్వర్యంలో "మెరా బూత్ సబ్ సే మజ్ బూత్" కార్యక్రమంలో

ఆర్మూర్, జూన్ 27 (యదార్థవాది) భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ, ఆర్మూర్ మండల శాఖ ఆధ్వర్యంలో "మెరా బూత్ సబ్ సే మజ్ బూత్" కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు పైడి రాకేష్ రెడ్డి గృహం అంకాపూర్ నందు గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ఎల్‌ఈడి స్క్రీన్ పై వీక్షించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ఆర్మూర్ పట్టణ మరియు ఆర్మూర్ మండల అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మోరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పఠనోత్సవం

మెర్తాడ్, జూన్ 27 (యదార్థవాది) మండలంలోని ధర్మోరా ఉన్నత పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ అందించిన సూచనల మేరకు ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు డి రవికాంత్. ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు కథలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచి చదివించారు. 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యపుస్తకంలోని వివిధ పేరాగ్రాఫ్‌లను సూచించి చదివించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులుగా ఉపాధ్యాయ బృందం గణేష్ గౌరవ్, పతాని గంగాధర్, క్రాంతి కుమార్ ఎం.రాజేశ్వర్ గంగా మోహన్ బి. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎం పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్ల పట్టాలు పంపిణీ

ఎడపల్లి, జూన్ 27 (యదార్థవాది) ఎడపల్లి మండలంలోని ఏ ఆర్ పి క్యాంప్, బ్రాహ్మణపల్లి, అబం గ్రామంలో ఎం పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూరిగుడిసెలలో నివసిస్తున్న ప్రజలకు గుడిసెలపైన కప్పడానికి నల్లపట్టాలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూర్రెల శ్రీధర్ వారి వెంట మండల అధ్యక్షులు మోపాల కమలాకర్ రెడ్డి, పోచారం సర్పంచ్ ఇంద్రకరణ్, ఏఆర్పిక్యాంపు సర్పంచ్ అలేఖ్య మహేష్ గౌడ్, గోపారి మహేష్ కుమార్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ ల దొంగతనం కేసులలో ఒక్క సంవత్సరము జైలు శిక్ష

మెర్తాడ్, జూన్ 27 (యదార్థవాది) మండలంలోని పలు గ్రామాలలో 2022వ సంవత్సరంలో వరుసగా ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలకు పాల్పడిన పల్లిపాటి ఏసుదాసు తండ్రి పేరు కొండయ్య నివాసము సింగరాయకొండ గ్రామము ఒంగోలు జిల్లా మరియు నర్రా శ్రీధర్ తండ్రి పేరు బాలయ్య నివాసము శాలిపేట్ గ్రామము చిన్న శంకరంపేట మండలం కి చెందిన ఇద్దరు వ్యక్తులను మెర్తాడ్ ఎస్సై గారు అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు ట్రాన్స్ఫార్మర్ కేసులకు సంబంధించిన 120 కిలోల వారు దొంగిలించిన కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకొని దర్యాప్తు అనంతరం వారి ఇరువురి పై ఆర్మూరు ఏ జె ఎఫ్ సి ఎం కోర్టు యందు చార్జిషీటు ఫైల్ చేయగా, ఆర్మూరు కోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి వేములదీప్తి సాక్ష్యాధారాలను పరిశీలించి ట్రయల్ నిర్వహించి ఈరోజు నేరస్తులు ఇరువురికి నాలుగు ట్రాన్స్ఫార్మర్ ల దొంగతనం కేసులలో ఒక్క సంవత్సరాము జైలు శిక్ష విధించినైనది. ఇట్టి కేసును చెట్టిక్రింది ముత్యం రాజు మెర్తాడ్ సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి నేరస్తుడు పైన కోర్టు నందు అబియోగా పత్రం దాఖలు చేయనైనది.ప్రభుత్వ తరపు న్యాయవాది ఏ పి పి శ్రీమతి పి.రాజేశ్వరి. కోర్ట్ కానిస్టేబుల్ శ్రీ.M.గణేశ్ గారు ఇట్టి కాసు లో నిందితులకు జైలు శిక్ష పడే విధంగా కోర్ట్ కి సాక్షాలను ప్రొడ్యూస్ చేసినారు.

పోటికి ధీటుగా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం బస్ స్టేషన్లను ఆధునిక హంగులతో సుందరీకరిస్తున్నామని ఆయన తెలిపారు. మంగళవారం మంత్రి పువ్వాడ,ఆర్టీసి ఎండి సజ్జనార్‌తో కలిసి ఎంజీబీఎస్‌ను తనిఖీ చేశారు. అనంతరం రంగారెడ్డి రీజియన్‌కు సంబంధించి ఆర్టీసి ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక ఏడాదిలో 100 బస్టాండ్లను ఆధునీకరించగా, ఈ ఏడాదిలో 150 బస్టాండ్లను ఆధునీకరించేందుకు సంస్థ ప్రణాళిక రూపొందించిందని ఆయన వివరించారు. ప్రయాణికులకు సౌకర్యాల విషయంలో ఏమాత్రం రాజీ పడటం లేదన్నారు. ఇప్పటికే 760 కొత్త బస్సులను కొనుగోలు చేశామని, త్వరలోనే హైదరాబాద్ లో నాన్ ఎసి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని ఎండి తెలిపారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, మెట్రో, రైల్వే, ఎయిర్ పోర్టు అథారిటీతో అనుసంధానం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు.సిబ్బంది పట్టుదలతో రెండేళ్లుగా సంస్థలోని 45 వేల మంది సిబ్బంది పట్టుదలతో పనిచేస్తున్నారని,వారు నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే సత్ఫలితాలు వస్తున్నాయని మంత్రి చెప్పారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇప్పటి వరకు 7 డిఏలను ప్రకటించామని, దాని వల్ల ఒక్కోక్కరి వేతనం 35 శాతం వరకు పువ్వాడ అజయ్ కుమార్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలతో ముచ్చటించారు. వారికి పండ్లు, జ్యూస్‌ను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 101 ప్రాంతాల్లో సామాజిక బాధ్యతగా ఆర్టీసి మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది వేల మంది సిబ్బంది రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారని, వారికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, దానం ఒక్కటే మార్గమన్నారు. అంతకముందు ఎంజీబీఎస్ ప్రాంగణంలో ఆర్టీసి ఎండి సజ్జనార్‌తో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమాల్లో ఆర్టీసి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, మునిశేఖర్, కృష్ణకాంత్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలి.. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్..

ఎడపల్లి, జూన్ 27 (యదార్థవాది): ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా బోధన్ ఏరియా కమిటీ ఎడపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల జిల్లా నాయకులు జిల్లా నాయకులు పెద్ది వెంకట రాములు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూర్జాన్, సిఐటియుజిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. జంగం. గంగాధర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వారు ఇరువురు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఓడిస్తారని తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించడం జరిగింది. ప్రధానంగా మా యొక్క డిమాండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి,ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలి.ఇండ్లుకట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం బదు లక్షలు ఇవ్వాలి. రేషన్ కార్డులు లేని వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి.పెన్షన్లు లేని వారందరికీ కొత్తగా పెన్షన్లు ఇవ్వాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగమణి, లక్ష్మి, బాలు, సాయమ్మ, మణేమ్మ,పద్మ,భూమవ్వ,రాజమణి, ఖలీల్ హైమద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కిషోర్ రెడ్డి

పెబ్బేరు, జూన్ 27 (యదార్థవాది) తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన టీఎన్ఎస్ఎఫ్ (తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన జనుపల కిషోర్ రెడ్డిని నియమిస్తూ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు విడుదల చేశారని కిషోర్ రెడ్డి తెలిపారు.కిషోర్ రెడ్డి గతంలో ఉమ్మడి పాలమూరు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా,జిల్లా అధ్యక్షులుగా,రాష్ట్ర ప్రచారా కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇప్పుడు రెండోసారి ఎన్నికయ్యారు.తెలంగాణ ఉద్యమంలో వనపర్తి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ గా పనిచేసి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో చాలా పోలీస్ కేసులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పోలీట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ కు ఎన్నికకు సహకరించిన వనపర్తి నియోజకవర్గ నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నా మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

వ్యాపార అవకాశాలను.. వెల్లడించిన ఎస్ఎఐఎఫ్ జోన్

హైదరాబాద్, జూన్ 27 (యదార్థవాది): భారత్, యుఎఇలు సంతకం చేసిన సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం(సిఇపిఎ) రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ(ఎస్ఎఐఎఫ్) జోన్ యుఎఇ షార్జా ప్రభుత్వ డిప్యూటీ డైరెక్టర్ అలీ అల్ ముతావా అన్నారు. మంగళవారం నగరంలో వారు మాట్లాడుతూ ఈ రెండు దేశాలు సిఇపిఎ క్రింద అందించబడిన సుంకం మినహాయింపులు, మెరుగైన మార్కెట్ యాక్సెస్‌పై ప్రభావం చూపడం ప్రారంభించాయన్నారు. ఫలితంగా డ్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడమే కాకుండా ద్వంద్వ మార్గాలలో పెట్టుబడులు కూడా జరుగుతున్నాయన్నారు. దీనికి అనుగుణంగా, అసోచామ్ జూన్ 22, 23 తేదీలలో హైదరాబాద్‌లో షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్, షార్జా ప్రభుత్వం, యుఎఇ, అసోచామ్ ప్రతినిధుల మధ్య సమావేశాలను నిర్వహించిందన్నారు. అసోచామ్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్, యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి రవి కుమార్ రెడ్డి కటారు మాట్లాడుతూ మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా, మధ్య ఆసియాలోని మార్కెట్‌లను చూస్తున్న భారతీయ వ్యాపారాల కోసం షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ(ఎస్ఎఐఎఫ్) జోన్, వారి మార్కెటింగ్ ప్రయత్నాలకు అత్యంత ప్రధానమైన శక్తి కావచ్చన్నారు. హైదరాబాద్ ఆధారిత పరిశ్రమలు, యుఎఇ మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయన్నారు. పారిశ్రామికవేత్తలలో అవగాహన పెంచడానికి, ప్రపంచ స్థాయిలో వారి వ్యాపారాన్ని విస్తరించటానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి హైదరాబాద్‌లో ఈ సమావేశాలను నిర్వహించామని అన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన శేషి రెడ్డి

బనగానపల్లె, జూన్ 27(యదార్థవాది): ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి అన్నారు. మంగళవారం పలుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో బదిలీపై వెళ్లిన హెచ్ఎం మల్లికార్జున నాయక్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, నాగరాజు, హుస్సేనయ్య ,హనుమంతు, పెద్దన్న, శేఖర్ ఉపాధ్యాయులను ప్రస్తుత హెడ్మాస్టర్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయాన్ని మరియు ఉపాధ్యాయులను శాలువా తో సన్మానించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను మంచి క్రమశిక్షణ మరియు పదో తరగతి పరీక్షలో విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత శాతం పెరిగిందని పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున నాయక్ కే దక్కుతుందని ఆయన చేసిన సేవలు మరువలేమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శివ రాముడు, రైస్ మిల్ గొల్ల శ్రీనివాసులు, బ్రహ్మానంద చారి, రాం పుల్లయ్య, గగ్గేర వెంకట రమణ, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్పి క్యాంప్ లో చత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కొరకు భూమి పూజ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఎడపల్లి, జూన్ 27 (యదార్థవాది) ఎడపల్లి మండలము లోని ఏఆర్పి క్యాంపు గ్రామంలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహ భూమి పూజ నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు మోపాల కమలాకర్ రెడ్డి, ఏ ఆర్ పి క్యాంప్ సర్పంచ్అలేఖ్యమహేష్ గౌడ్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఆర్ పి క్యాంప్ యువకులు ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరిక

ఎడపల్లి, జూన్ 27 (యదార్థవాది): ఈరోజు ఏఆర్పి క్యాంప్ గ్రామానికి చెందిన యువకులు విసోద్ కురుమల, జితిన్, సుశీల్, సాయికుమార్ శ్రీను, రాకేష్, అర్జున్, శంకర్, నవదీప్, హనుమంతు, గణేష్ శ్రీనివాస్, సోను, వీరితోపాటు మరో 30 మంది యువకులు ఆర్మూర్ లో ఎంపీ అరవింద్ గారి సమక్షంలో మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, ఏ ఆర్ పి క్యాంప్ సర్పంచ్ మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.

కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీలు-స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి, జూన్ 27 (యదార్థవాది): నిజాంబాద్ జిల్లా పలు గ్రామాలలోని పోతంగల్ మండలంలోని, హంగార్గపారం (5)గురికి, పోతంగల్ 5(6)గురికి, జల్లపల్లిఫారంలో (3)గురికి, కొద్దుర్ల(1), హంగార్గ(M)లో (1)మొత్తం 16మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి, చెక్కులను శాసనసభపతి శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద బాన్వాడలో చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.

ఉప్పల్ ఆరోగ్య కేంద్రం తనిఖీ

ఉప్పల్, జూన్ 27 (యదార్థవాది) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి ఆరోగ్య మహిళా కార్యక్రమంఅమలుఆరోగ్య కేంద్రం రికార్డులని మమ్మరంగా తనిఖీ చేశారు. డా.పుట్ల శ్రీనివాస్ స్వయానా శిశు వైద్యుడు కావడంతో అప్పుడే పుట్టిన బిడ్డను పరీక్షించి కేసీఆర్ కిట్‌ను జారీ చేసి తల్లిపాలు ఇవ్వడం వాటి ప్రాముఖ్యతనుతల్లికి వివరించారు. వర్షాకాలం మొదలు అయినందున ప్రజలకు దోమకాటు వలన వచ్చే ఆరోగ్య సమస్యల గురుంచి అవహగానా కల్పించాలని డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.

రేషన్ కార్డు ఉన్నవారికి గోధుమ పిండి

అమరావతి, జూన్ 27 (యదార్థవాది) రేషన్ కార్డు ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పట్టణాల్లో రేషన్ కార్డులు ఉన్నవారికి ఫోర్టీఫైడ్ గోధుమపిండి సరఫరా చేస్తామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రకటించారు. ఒక రేషన్ కార్డు పై ఒక కిలో గోధుమపిండి 16 రూపాయలకే అందిస్తామని మంత్రి తెలిపారు. విజయనగరంలో పౌర సరఫరాల అధికారుల ప్రాంతీయ సదస్సులో ఈ ఆదేశాలు ఇచ్చారు.

కాంగ్రెస్ వస్తుంది గూడు కల్పిస్తుంది

హుస్నాబాద్ ప్రతినిధి (యుదార్థవాది): వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది గౌరవల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు గూడు కల్పిస్తుందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఎన్ పోతారంలో వల్లి పల్లెకు ప్రవేశ్ అన్న గతసంగతకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ శివారులో గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులు ఏర్పాటు చేసుకున్న నివాస ప్రాంతానికి మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవేశ్ రెడ్డి సందర్శించి భరోసా కల్పించారు .ప్రాజెక్టు భూనిర్వాసితులకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ది దే అని అలాంటిది భూనిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అని ఆలాంటి ఊరు వదిలి పొవాల్సిన పరిస్థితి గూడాటిపల్లి వాసులకి రావటం బాధాకరమని,నివేషణ స్థలాలు ఇచ్చి ఉండటానికి ఇల్లు కట్టి ఇవ్వాలిన ప్రభుత్వం భూనిర్వాసితుల పట్ల సరైన న్యాయం చేయకుండానే వేలులు దులుపుకుందని అన్నారు.ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేసిన ఓ మహిళకు ఒక ఆరు నెలలు ఓపిక పట్టండి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది,సొంత ఇంట కళ నెరవేరుతుందని స్థలం ఉంటే కట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ 5 లక్షల రూపాయలు సాయం చేస్తుందని తెలిపారు ,అనంతరం ఎస్ పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంది ఇందిరి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చటోయే హామీలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి నమ్మకంగా మీరు ఓటు వేస్తే ఆ నమ్మకాన్ని వమ్ము చేశాడని ఇందిరి అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారని ఇందిరి ఉద్యోగం అని రకరకాల పాపిలు ఇచ్చి ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేశారని అన్నారు.ప్రవేశ్ రెడ్డి సమక్షంలో బొమ్మగాని యాదగిరి ఆధ్వర్యంలో పార్టీలో చేరడానికి వచ్చిన పలువురు యువకులకు ,నాయకులకు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవేశ్ రెడ్డి తో పాటుగా పీసీసి సభ్యులు శేషం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలికట్టి శివయ్య, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐంక చందు, అక్కన్న పేట మండల అధ్యక్షులు జంగ పల్లి అయిలయ్య, పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు పొతుగంటి బాలయ్య, అక్కన్న పేట్ సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి, గుడాట్ పల్లి సర్పంచ్ బద్దం రాజ రెడ్డి, టౌన్ కౌన్సిలర్లు వల్లపు రాజు, పూన్నా సది - లావణ్య, మ్యాదర బోయిన శ్రీనివాస్, బార్ కౌన్సిల్ సభ్యులు చిల్లారి రవి, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగిడి అయిలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ లు గుర్రాల లింగా రెడ్డి, బండి కుమార్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్న వేన విద్యా సాగర్, సీనియర్ నాయకులు వెన్న రాజు, బుర్ర కీష్ణ స్వామి, మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరి బాబు, మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి, ఆలేటి జగ్గా రెడ్డి, దేవసాని నర్సింహా రెడ్డి, యాదవ రెడ్డి, కర రవిందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గాజుల చంద్రయ్య, సంగ కుమార్, బోయిని రాజ మల్లయ్య, బందారపు హరీష్, లావుధ్య జవహర్ , పోసుల కుమార్, ముదర్ బోయిన శ్రీకాంత్, ముదికే ప్రశాంత్, మారుపాక గణేష్, భాస బోయిన రాజ్ కుమార్, వేల్పుల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మానవత్వం మంట కలిసిన వేళ



హుస్నాబాద్ ప్రతినిధి (యుదార్థవాది): నవ మాసాలు మోసి కనాల్సిన బిడ్డ భారమైందో ఏమో..? ఎవరో మురుగు కాలువలో పడేశారు. ఈ సంఘటన మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మంగళవారం స్థానికులను కంటతడి పెట్టించింది. స్థానికుల కథనం ప్రకారం మంతలంలోని ముల్కనూర్ గ్రామంలో మత్స్యకార సంఘ భవనం సమీపంలో మురుగు కాలువ నుంచి దుర్వాసన రావతంతో స్థానికులు గుర్తించి వెంటనే ముల్కనూర్ పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మహేందర్ మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజిఎం కు వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. ఈ మృతదేహం ఎవరిది? ఇక్కడికి ఎలా వచ్చింది? ఎవరు పడేసి వెళ్లారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

గ్రామాలలో విక్రయిస్తున్న గంజాయి

సిరికొండ ప్రతినిధి (యుదార్థవాది): ఫీఏంగల్ ఎక్సైజ్ బృందం సిరికొండ నుండి కొండూరు రోడ్డులో రూట్‌వాచ్ నిర్వహించి 950 గ్రాముల ఎండు గంజాయిని మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు కొందరు గ్రామంకి చెందిన సాయి భాను, వొల్లం మహేష్ సిరికొండ మండలంలో సాయి భాను నీ అరెస్టు చేసి అతని దగ్గర నుండి బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఒరిస్సా నుంచి ఎక్సైజ్ ప్రాంతం నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసి ఢిచేపల్లి, ఇందల్వాయి, సిరికొండ మరియు ఫీఏంగల్ మండలాల చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తున్న వొల్లం వంశీ, వంశీ పై గతంలో దొంగతనం కేసులు, ఎండు గంజాయి కేసులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజమండ్రి, విశాఖలో మరియు తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయాయి. ఈ తనిఖీల కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ సిబ్బంది ఏ.వేణు మాధవ్ -సర్కిల్ ఇన్స్పెక్టర్, నర్సింహులు-సబ్-ఇన్‌స్పెక్టర్, ఫయాజ్-హెడ్ కానిస్టేబుల్, దాతాద్రి, మహేష్, శ్రీ నివాస్ రెడ్డి కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

భారత దేశం బూత్ స్థాయి కేంద్రం స్థాయి
దీపజన్ స్థాయి నాయకులు రాజేంద్రనగర్ అధ్యక్షుడు బాబురావు నివాసంలో ఏర్పాటు చేసిన బుద్ధితెర ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ దీపజన్ అధ్యక్షుడు గుంజ బాబురావు జిల్లా నాయకురాలు గౌరీదేవి దీపజన్ ఎస్సీ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తొండుపల్లి మల్లేష్ ఇవేపు గోపాల్ నీలయర్ నాయకులు జంగయ్య యాదవ్ రాజు తదితులు వీక్షించారు.
రాజేంద్రనగర్ జూన్ 27 (యుదార్థవాది)

విశ్వ గురువుగా ఎదిగిన మోడీ

మోదీ పాలన కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు : తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ జూన్ 27 (యుదార్థవాది)రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ బీజేపి పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మేరా బూత్ మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని భారీ ఎల్ ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి బీజెపి కార్యకర్తలతో కలిసి వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షురాలు లోక్ సభ సభ్యురాలు భారతి బెన్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా భారతి బెన్ శీయల్ మాట్లాడుతూ మేర బూత్ మజ్ బూత్ ప్రతి గ్రామం నుంచి ప్రతి బూత్ ను అన్ని రంగాల్లో పార్టీని బలోపేతం చేసి భారీ మెజార్టీతో బీజేపి పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలందరూ బీజేపి పార్టీ మొగ్గు చూపుతున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి జెండా ఎగరడం భాయమని అలాగే రాజేంద్రనగర్ నియోజవర్గంలో కమలం వికసిస్తుందని ఆమే ధీమా వ్యక్తం చేశారు.ఈలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కార్పొరేటర్ ని అభినందించడం జరిగింది.కార్పొరేటర్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్ళి ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో అన్ని రంగాల్లో విశ్వ గురువు రాష్ట్రంగా అవతరించిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మల్లారెడ్డి రాజేంద్రనగర్ నియోజవర్గ అసెంబ్లీ కన్వినర్ మల్లేష్ యాదవ్ జోగిరవి నరసిమ్ముదరాజ్ చిన్న శ్రీకాంత్ రెడ్డి పాండయాదవ్ లక్ష్మి శరణమ్మ మాజర్ రఘునాథ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

హైదరాబాద్,జూన్ 27 (యుదార్థవాది) అనుమానం పెనుభూతం అని పెద్దలు ఊరికే అనలేదు. భార్యా లేదా భర్తలో అనుమానం మొదలైతే వారి కాపురం కలహాల కాపురంగానే మారిపోతుంది. గొడవలు జరిగితే మామూలే గానీ ఆ అనుమానం ప్రాణాలు తీసేవరకు వెళ్తే పరిస్థితులు వస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్ నగరంలోని బోరబండలో మంగళవారం తెలవారుజామున జరిగింది. కడదాకా తోడుండాల్సిన భర్తే ఆ ఇల్లాలి పాలిట యమ పాశంగా మారాడు. అనుమానం అనే రోగిలో రగిలిపోయిన ఆ భర్త, కట్టుకున్న భార్య ప్రాణాలను తీసేదాకా విడిచిపెట్టలేదు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. భార్య ఫాతిమా(35)ను భర్తని మిరాజ్ అలీ అతి దారుణంగా చంపేశాడు. దంపతులు మీరాజాలి, ఫాతిమా స్థానికంగా నివాస ముంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. గత కొంతకాలంగా ఇరువురి మధ్య కలహాలు మస్తూ ఉన్నాయి. భార్యను అనుమానిస్తున్న మిరాజ్ అలీ అమెతో ప్రతీరోజు గొడవ పడేవాడు. ఈ విషయంపై సోమవారం రాత్రి కూడా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మిరాజ్ అలీ.. భార్య ఫాతిమా తలపై రాడ్‌తో బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఫాతిమా సంఘటనా స్థలంలోనే మృతి చెందినది.సిందితుడు పరిస్థితి ఏమిటి? ఎవరు ఏమి చేస్తున్నారు? అనే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చూరీకి తరలించారు. సిందితుడు మిరాజ్ అలీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి మరణించడం తండ్రి ప్రేమకు దూరమవ్వడంతో వారి ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు.

ఎల్లమ్మ గుడి నిర్మాణ పనులు పూర్తి

కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్

కీసర జూన్ 27 (యుదార్థవాది) దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని నాల్గవ వార్డులో 23వ సర్కిల్ సెంబర్ బల్లేష్, స్థానిక కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల కోరిక మేరకు రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణ పనులు నీటితో పూర్తిస్థాయిలో గుడి పనులు ముగిసాయి. అనంతరం గుడికి పెయింటింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్, మంకరాజ్ మల్లేష్, టి ఆర్ నైన్ అధినేత రమేష్,వార్డ్ అధ్యక్షులు బాకర్,స్థానిక ప్రజలు అందరూ కలిసి అమ్మవారికి పూజా కార్యక్రమాలు ప్రారంభించి తమకనాడు నుంచి తీసుకొచ్చిన కళాకారుల చేత అమ్మవారిని,నిర్మాణ పనులు చేపట్టారు. గుడికి పెయింటింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. అలాగే ప్రజలందరూ కూడా అమ్మవారి దయతో పనులుకి ఎలాంటి అటంకం జరగకుండా మంచిగా జరగాలని మంగళవారం పూజా కార్యక్రమాలు ప్రారంభించి ఈ పెయింటింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు సాగిస్తున్న కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్ కి స్థానిక ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేశారు.

డ్రైనేజీ పనులకు శ్రీకారం

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర జూన్ 27 (యదార్థవాది) నాగారం మున్సిపాలిటీ కొమ్మిరవ వార్డులోని విష్ణుపురి కాలనీలో స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రూ. 6.50 లక్షల నిధులతో నూతన భూగర్భ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కొమరగల్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బందారి మల్లేష్ యాదవ్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత రెడ్డి మాట్లాడుతూ వార్డుల పరిధిలోని సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుపురి కాలనీ అధ్యక్షులు బగడిన్, కాలనీ ప్రతినిధులు పైళ్ల మల్లా రెడ్డి, కొత్త గోపాల్ రెడ్డి,పీసేశం,ఆకోల్,కాలెల్ల శ్రీనివాస్,చిల్కూరి ప్రసాద్,కిషన్ నాయక్, వెంకట్ చారి,నాగ మస్తాన్,రమమహత్,శ్రీను గౌడ్, రమేష్, నర్సింహా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కష్టాలకు పరిష్కారం

కార్పొరేటర్ గోకల శ్రీత గౌడ్

రాజేంద్రనగర్ జూన్ 27 (యదార్థవాది) ప్రజలకు త్రాగునీటి కష్టాలను దశలవారీగా తీర్చుతున్నాము కార్పొరేటర్ గోకల శ్రీతత సురేష్ గౌడ్ తెలిపారు. బండ్లగూడ మున్సిపల్ జానర్ కార్పొరేషన్ పరిధి 18 వార్డు ఓ నగర్ కాలనీలో జరుగుతున్న త్రాగునీటి పైప్లైన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని సమస్యలను దశ లవారీగా పరిష్కరిస్తూ సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జరుగుతున్న పైప్లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి మంచినీటిని అందిస్తామని స్పష్టం చేశారు. స్థానికులు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

అడ్డగూడూర్ జూన్ 27 (యదార్థవాది) అన్నపూర్ణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అందులో భాగంగానే నేడు అడ్డగుడూర్ మండలం "బొడ్డుగూడెం,మానాయి కుంట పాఠశాలలో నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్ నభ్యులు మాట్లాడుతూ అడ్డగుడూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏ విధంగా కూడా చదువుకు దూరం అవొద్దు అనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్నులు పంపిణీ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబుమోహన్,మాజీ సర్పంచ్ కేదారి నిందులు బుర్ర అనిల్ కుమార్ బాలెల అరవింద్ గుగ్గిళ్ల భరత్ మందేవల్లి సతీష్ యాదవ్ మర్రా రమేష్ ,మేకల ప్రవీణ్ ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ ప్రతాంతిలు తదితరులు పాల్గొన్నారు.

భట్రాజులను బిసి-డి నుండి ఎలోకి మార్చాలి

అంబర్ పేట జూన్ 27 (యదార్థవాది) జూలై 2న జరిగే జరగబోయే యువతన ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఆందోళనలు ధర్నాల ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి బట్రాజు కులాన్ని బీసీడీ నుండి ఏకి మార్చే విధంగా తన వంతు కృషి చేస్తానని యువజన అధ్యక్షి బిబి మహేష్ రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బట్రాజులు అర్థికంగా రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, ఆ దిశగా ముందడుగు వేయాలంటే మనల్ని మనం మార్చుకోవాలన్నారు. తాను గెలిచిన తర్వాత బట్రాజు సోదరులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు.

పేద కుటుంబాలకు చేయూత

ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రాజమల్లు

ముస్తాబాద్, జూన్ 27 (యదార్థవాది): జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు ఆధ్వర్యంలో పది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ గురువారం తొలి ఏకాదశి పర్వదినం ఉందని గ్రామంలోని నిరుపేదలకు సహాయం చేయాలని గూడెం గ్రామ వాస్తవ్యులు చిట్టేని మాధవి వెంకటేశ్వరరావులను కోరగా వెంటనే స్పందించి వారి బావ విద్యాసాగర్ రావు సహకారంతో పదిమంది నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అడగగానే స్పందించి సహాయం చేసిన మాధవి వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ రామచంద్రం,ఎస్ఎంసి చైర్మన్ స్వామి భూమయ్య, శ్రీనివాస్ బుచ్చయ్య,బాలయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చీకోడ్ లో.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

ముస్తాబాద్, జూన్ 27 (యదార్థవాది): జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవ్వకు 50 వెలు,సోము బాబాయికి 35 వేలు పల్లపు సుగుణకు 19 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అభివృద్ధే వ్యయంగా అనేక సంక్షేమం పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంపెల్లి శ్రీనివాస్,పడిగే ఆంజనేయులు, రాజు, ఆంజనేయులు,మల్లేష్,లక్ష్మణ్,యాదగిరిరెడ్డి,వెంకటిరెడ్డి, సాయికుమార్,లక్ష్మినర్స్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కేటీఆర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

40 క్వింటాళ్ల.. రేషన్ బియ్యం పట్టివేత

పెబ్బేరు, జూన్ 27 (యదార్థవాది): అక్రమంగా రవాణా చేసేందుకు నిలువ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పెబ్బేరు పోలీసులు సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు.అధికారులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.మదనాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ రేషన్ బియ్యం కొనుగోలు చేసి కోళ్ళ ఫారాలకు అమ్ముకుంటు ఉంటాడు. అందులో భాగంగా మంగళవారం అలంపూర్ ఏరియాలో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి బోలెరోలో తీసుకొని పోతుండగా పెబ్బేరు బైపాస్ నందు ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ వేణు ఆధ్వర్యంలో పెబ్బేరు పోలీసులు పట్టుకున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ పిర్యాదు మేరకు బోలేరో డ్రైవర్ కురుమూర్తి,కొనుగోలు చేసిన వ్యక్తి వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తుర్కపల్లి గ్రామ అభివృద్ధికి విజ్ఞప్తి

బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సాయి ప్రసాద్

ముస్తాబాద్, జూన్ 27(యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసమని గ్రామ సర్పంచ్ తనయుడు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సాయిప్రసాద్, మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, ఫంక్షన్ హాల్ భూమిపూజ, ఓపెన్ జిమ్,మినీ గ్రంథాలయం ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడుంటానని హామీ ఇవ్వడం జరిగిందని సాయిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ డాక్టర్స్ నూతన కార్యవర్గం

తిరుపతి, జూన్ 27 (యదార్థవాది) ఎస్ వి వైద్య కళాశాల్లో ప్రభుత్వ డాక్టర్ స్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాడా కార్యవర్గం. నూతన కార్యవర్గం లో ప్రెసిడెంట్ గా డాక్టర్ సుబ్బారావు, సెక్రటరీ గా డాక్టర్ అదినాటేస్, కోశాధికారి డాక్టర్.హరిబాబు, ను ఎన్నుకున్నారు, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పార్థసారథి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, నీముతులు అయ్యారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంఘము డాక్టర్స్ కోసం అహర్నిశలు పని చేస్తుందని అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ వివైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.చంద్రశేఖరన్, నికలసి వినతిపత్రం అందిచారు, నూతనంగా ఏర్పడా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్.రామ్మోహన్, డాక్టర్ సాధన, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్లపై ఉన్న శ్రద్ధ.. కాలువ పనులపై లేదు

నారాయణపూర్ కుడి కాలువ పనులకు మోక్షం ఎపుడు తొమ్మిదేళ్లుగా పూర్తి చేయని ప్రభుత్వం

గంగాధర, జూన్ 27 (యదార్థవాది) గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో అసంపూర్తిగా ఉన్న నారాయణపూర్ కుడికాలువ పనులను టిపిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఎడమ, కుడి కాలువ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఎల్లంపల్లి ఎడమ కుడి కాలువ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలున్న కేవలం 10 శాతం పనులను పూర్తి చేయకుండా స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నాడన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు కమిషన్లపై ఉన్న శ్రద్ధ కుడి, ఎడమ కాలువల పనుల పూర్తిపై లేదన్నారు. అదనపు టీఎంసీ కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, కుడి ఎడమ కాలువ పనుల పూర్తి కోసం నిధులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని కోనసీమగా మార్చుతానని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గంగాధర మండలంలోని ఎగువ గ్రామాలు, బోయినపల్లి మండలంలోని గ్రామాలు ఎడారిగా ఎందుకు మారుతున్నాయో తెలపాలని ప్రశ్నించారు. నారాయణపూర్ కుడి, ఎడమ కాలువల క్రింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి, పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట మరమ్మత్తు కోసం, గంగాధర ఎల్లమ్మ చెరువు కట్ట గండి పూర్చడం కోసం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపూర్ కుడి ఎడమ కాలువ పనులను పూర్తి చేయకుంటే గంగాధర, బోయినపల్లి మండలాల రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర, బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్, వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలిపాక స్వామి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బూర్గు గంగన్న, వీరేశం, సుద్దాల రాజశేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, తోట కరుణాకర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, చిప్ప చక్రపాణి, రాచమల్ల భాస్కర్, కరీం, పెద్దోల రాజేశం, ముచ్చె శంకరయ్య, పుల్కం నరసయ్య, మల్లేశం, దోమకొండ మహేష్, రమేష్, కొల ప్రభాకర్, వినోద్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, అంజిరెడ్డి, పోచమల్లు, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో.. స్వచ్ఛత పఖ్వాడపై అవగాహన

గోదావరిఖని, జూన్ 27 (యదార్థవాది): భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిస్వాత్మకంగా నిర్వహించిన మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం, డైరెక్టర్ జనరల్ సూచనలను అనుసరించి సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛత పఖ్వాడ-2023 అనే నినాధంతో స్వచ్ఛ్ భారత్ పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఇందులో భాగముగా మంగళవారం పరిసర గ్రామాలైన ముస్త్యాల, సుందిళ్ళ, మేడిపల్లి గ్రామాలలో సింగరేణి కళాశాలలచే స్వచ్ఛత పఖ్వాడ పై అవగాహణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణం కోసం సింగరేణి కళాకారులచే పాటల ద్వారా, నాటికల ద్వారా అవగాహణ కల్పించటం జరిగింది. ముస్త్యాల,సుందిళ్ళ, మేడిపల్లి గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత, ప్లాస్టిక్ వలన కలుగు అనార్థాలు తదితర అంశాల పై గ్రామస్తులకు అవగాహణ కల్పించటం జరిగింది. గ్రామాలలో ప్రతి ఒక్కరూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మన ఆరోగ్యం కూడా భాగుంటుందని ప్రతి ఒక్కరు తమ గృహాలను ఏవిధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని. ప్రతి ఒక్కరూ విధిగా స్వచ్ఛతను పాటించాలని నాటిక ద్వారా గ్రామస్తులకు అవగాహణ కల్పించటం జరిగింది. కళాకారుల ప్రదర్శనకు గ్రామస్తుల నుండి విశేష స్పందన రావటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, ఎస్.ఓ.టు.జీఎం ఎం.రామ్ మోహన్, డీజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, ఎస్టేట్ మేనేజర్ సాంబ శివరావు, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి మరియు సింగరేణి కళాకారులు సతీష్, రాజా బాబు, జలపతి, శ్రీనివాస్, రాజా మౌళి, శంకర్ పాల్గొన్నారు.

అర్జీ వన్ అధికారులతో జిఎం సమావేశం

గోదావరిఖని, జూన్ 27(యదార్థవాది): ఆర్జీ-1 జిఎం కార్యలయంలో ఆర్జీ-1 లోని అన్ని గనుల సంక్షేమాధికారులతో పర్సనల్డిపార్ట్ మెంట్ అధికారులతో ఆర్జీ-1 డిజిఎం పర్సనల్సి. హెచ్ లక్ష్మినారాయణ సంక్షేమం, డిపెండెంట్ ఉద్యోగాల గురించి, పెండింగ్ నామినేషన్స్, సర్వీస్ సంబంధిత విషయాలు, టర్మినల్ బెనిఫిట్, క్వార్టర్ల కేటాయింపు, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ తదితర సమస్యల పరిష్కారాలు గురించి ప్రతి నెల నిర్వహించు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆర్జీ-1 డిజియం పర్సనల్ సి.హెచ్.లక్ష్మినారాయణ మాట్లాడుతూ వివిధ గనులు, డిపార్ట్ మెంట్లలోనూతన నామినేషన్స్ షెడ్యూలు ప్రకారం ఎంతమంది పెట్టుకున్నారు. ఆలాగే పనిచేసి చనిపోయిన లేదా మెడికల్ అన్ ఫిట్ అయిన మెడికల్ ఇన్ వాలిడేషన్ అయిన ఉద్యోగులు అర్హత గల తమ డిపెండెంట్ ఉద్యోగ నిమిత్తం కారుణ్య నియామాక/డిపెండెంట్ ఉద్యోగ ధరఖాస్తులు సంక్షేమం, టర్మినల్ బెనిఫిట్స్, క్వార్టర్ల కేటాయింపు, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ విషయాలపై చర్చించటం జరిగింది. పై విషయాలపై త్వరితగిన పూర్తి చేయాలని డిజియం పర్సనల్ అదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమములో ఆర్జీ-1 సి.హెచ్ లక్ష్మినారాయణ, సినియర్ పి.ఒ శ్రావణ్ కుమార్, నరెన్ చక్రవర్తి, కందగడ్ల శ్రీనివాస్, సంక్షేమాధికారులు హన్మంతరావు, రవిందర్, గణేష్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విజబుల్ పోలీసింగ్ తో నేరాల నియంత్రణ

- అక్రమ రవాణా కట్టడికి సరిహద్దు చెక్ పోస్టులు
- పోలీస్ సిబ్బందికి రివార్డులు
- నేర సమీక్షలో పోలీస్ కమిషనర్

భమ్మం, జూన్ 27 (యదార్థవాది) నేరాల నియంత్ర ఇకు విజబుల్ పోలీసింగ్ తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు.మంగళ వారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల ద్వారా కట్టడి చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్ లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హెలాటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా జాతీయ,రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి భమ్మం రూరల్ వరకు శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు, తల్లాడ నుండి సత్తుపల్లి వరకు ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు అయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వున్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్ ,సిపీఆర్ ద్వారా రక్షించేందుకు,అదేవిధంగా అత్యవసర, మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంటా వున్న పెట్రోల్ బంక్‌లు, ఎాటల్స్, దుకాణాలు,దాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రధమిక చికిత్స,సిపీఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా వుండాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించి పరిపాలనా పరమైన ముందస్తు ఏర్పాట్లు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పెర్కొన్నారు.సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు.ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన వుండాలని అన్నారు.జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు.సమావేశంలో బ్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్,అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్ ,అడిషనల్ డీసీపీ కుమారస్వామి,ఏసీపీలు ప్రసన్న కుమార్,గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విదేశీ పర్యటనకు ఎంపీ గురుమూర్తి

బిషప్స్ కౌన్సిల్ సభ్యుల ఆశీర్వాదం

తిరుపతి, జూన్ 27 (యదార్థవాది) ఆంధ్ర ప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ ఏ పి బి సి రిజిస్టర్ కార్యవర్గ బోర్డు కమిటీ సభ్యులు విదేశీ పర్యటనకు ఎంపి మద్దిల గురుమూర్తి కి వీడ్కోలు పలుకుతూ దేశంలో శాంతి పద్ధతులపై పార్లమెంటులో చర్చించాలని కోరుతూ పుష్పగుచ్చన్ని ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో శాంతి నెలకొల్పే దిశగా పార్లమెంటులో చర్చించాలని కోరారు. అనంతరం ఎంపీ విదేశాలకు ప్రయాణమై వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రార్థించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు కోశాధికారి బిషప్ రెబ్బ విక్టర్ పాల్ జాయింట్ సెక్రటరీ బిషప్ సి.హెచ్. మోజేస్ బిషప్స్ కౌన్సిల్ ఈ సి మెంభరస్ నవీన్ కుమార్ బిషప్ మోజెస్ పరమశివం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం.. ఇంటింటికీ కాంగ్రెస్ పాదయాత్ర

కుత్బుల్లాపూర్, జూన్ 27 (యదార్థవాది): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మార్పు కోసం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సర్పారెడ్డి భూపతి రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర జీడిమెట్ల డివిజన్ లోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్న భూపతి రెడ్డి స్థానికులు సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ మాజీ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ చైర్మన్ చాంద్ పాషా భౌరంపెట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి 129 డివిజన్ అధ్యక్షులు నీలి రమ్మాతుల్ల మక్బూల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ భవాని 132 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగలక్ష్మి ఎఐసిసి హ్యూమన్ రైట్స్ యువజన అధ్యక్షులు ఇదుగు రాధ కృష్ణ జంగారెడ్డి కుమార్ పూర్ణచందర్ ధ్రువ భాస్కర్ దుర్గా ప్రసాద్ చింతకింది సురేష్ యువజన కాంగ్రెస్ నాయకులు అరుణ్ రెడ్డి లక్ష్మణ్ బండి సాయి బండ నవీన్ దుబాయ్ మల్లారెడ్డి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమ బద్ధీకరణపై అవగాహన

విశాఖపట్నం, జూన్ 27 (యదార్థవాది): కంచర్లపాలెం ట్రాఫిక్ సిఐ ముళ్ళ అప్పారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై కంచరపాలెం పరిసర ప్రాంతాల్లో మంగళవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ మేరకు కరాస నుంచి మర్రిపాలెం, 104 ఏరియా వరకు ఉన్న బిఆర్టిఎస్ రోడ్డుపై ఇరువైపులా నిత్యం వ్యాపారాలు జరుగు తుంటాయి. వ్యాపారులు తమ వ్యాపారాలను రోడ్లపై చేయడం వల్ల ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అనేకసార్లు ట్రాఫిక్ నిలిచిన సంఘటనలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ఎవరు కూడా రహదారి పైకి వచ్చి వ్యాపారాలు చేయకూడదని వాహనాలను ఒక క్రమ పద్ధతిలోనే రోడ్డు ప్రక్కన నిలపాలని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ట్రాఫిక్ కి అడ్డుగా ఉన్న వాటిని తొలగించారు. చిరు వ్యాపారులు తోపుడు బండ్ల వర్తకులు తమ తమ వ్యాపారాలు రోడ్డుపై ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా చేయాలని అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ మొబైల్ ఏఎస్ఐ అప్పారావు హెచ్చీ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్

తిరుపతి, జూన్ 27 (యదార్థవాది) రోడ్డు యాక్సిడెంట్లో ప్రమాదానికి గురై కుడి చేయి పోగొట్టుకున్న మాధవ నగర్ కు చెందిన బాధితుడు భార్గవ్ కి తోటి ద్విచక్ర వాహన మెకానిక్స్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మొత్తాన్ని వసూలు చేసి తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డికి అందజేశారు. అనంతరం ఆవుల రెడ్డి కమిటీ నేతలు సభ్యులతో కలిసి బాధితుడు భార్గవ్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. త్వరలో యూనియన్ తరపున కూడా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆవుల మునిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో ఏమి చేస్తున్న ప్రతి 2 వీలర్స్ మెకానిక్స్ కుటుంబానికి అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. మెకానిక్ కు చిన్న ప్రమాదం జరిగిన కమిటీ సాయం చేయడంలో ముందుంటుంది అన్నారు. అంతేకాకుండా మార్కెట్లోకి కొత్తగా విడుదలవుతున్న కొత్త రకాల స్కూటర్లు పై అవగాహన కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి టూ వీలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చంద్రగిరి ఇన్ చార్జీ కుమార్, జలంధర్, హరి, మురుగ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com